# బీఆర్ఎస్‌లోకి వలసల జోరు

- గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే షకీల్
- బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలని సూచన

బోధన్, నవంబర్ 19: వివిధ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లోకి వలసలు జోరుగా కొనసాగుతున్నాయి. రెంజల్ మండల కేంద్రానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీకి చెందిన యువకులు ఆదివారం పట్టణంలో ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే రోజుల్లో యువతతోపాటు, ప్రజల సంక్షేమానికి పాటుపడే బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలని కోరారు. సీఎం కేసీఆర్ హయాంలో చేపట్టిన అధివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ప్రజలల్లోకి తీసుకెళ్లాలని యువకులకు సూచించారు.



బీఆర్ఎస్‌లో చేరిన రెంజల్ మండలానికి చెందిన యువకులతో ఎమ్మెల్యే షకీల్

### సాలూరా వార్డు సభ్యుడు..

సాలూరా వార్డు సభ్యుడు బండె గంగాధర్ బోధన్ ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆయనకు ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గిర్దావర్ గంగారెడ్డి, బీఆర్ఎస్ సాలూరా మండల అధ్యక్షుడు గోగినేని నరేంద్రబాబు, సీనియర్ నాయకుడు బుద్దె రాజేశ్వర్ తదితరులు ఉన్నారు.



సాలూరాలో గులాబీ కండుడా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎంపీపీ బుద్దెసావిత్రీ రాజేశ్వర్

### బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నాయకులు

బోధన్ రూరల్, నవంబర్ 19: మండలంలోని కుమ్మన్‌పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగ్రమ్,మారుతి, హన్మండ్లు బోధన్ ఎంపీపీ బుద్దె సావిత్రీ రాజేశ్వర్, సర్పంచ్ గంగాధర్, ఎంపీటీసీ గంగాన్ ప్రభాకర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎంపీపీ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కేసీఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి బీఆర్ఎస్‌లో చేరినట్లు నాయకులు తెలిపారు. మళ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి షకీల్ గెలుపు కోసం తమ వంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు బుద్దెరాజేశ్వర్, నాయకులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర సరిహద్దులో వాహనాల తనిఖీ



చెక్ పోస్టు వద్ద తనిఖీలు చేపడుతున్న ఎస్సై ఉదయ్‌కుమార్

రెంజల్, నవంబర్ 19: మండలంలోని కందకుర్తి సమీపంలో ఏర్పాటు చేసిన అంతర్రాష్ట్ర చెక్ వద్ద వాహనాల ఆదివారం ముమ్మరంగా తనిఖీ చేపట్టినట్లు ఎస్సై పి.ఉదయ్‌కుమార్ తెలిపారు. తెలంగాణ, మహారాష్ట్ర అధికారుల ఆదేశాల మేరకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో నిరంతరం తనిఖీలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. మద్యం, డబ్బులు అక్రమంగా తరలిస్తే చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

## ఇసుక ట్రాక్టర్ బోల్తా



బోల్తా పడిన ఇసుక ట్రాక్టర్ ట్రాలీ

శక్కర్‌నగర్, నవంబర్ 19: బోధన్ పట్టణంలోని ద్యాకంగల్లీలో ఆదివారం ఉదయం ఇసుక ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడిందని పోలీసులు తెలిపారు. ఈ సంఘటనలో రోడ్డు పక్కనే ఉన్న ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయని తెలిపారు. డ్రైవర్ ట్రాక్టర్‌ను వదిలి పారిపోయాడని తెలిపారు. గాయాలైన వ్యక్తిని బోధన్‌లోని జిల్లా ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఈ విషయంలో కాలనీకి చెందిన పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. నిత్యం అతివేగంతో అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని కాలనీవాసుల ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు కాలనీవాసులను సముదాయించి, ట్రాక్టర్‌ను రోడ్డుపై పక్కకు నుంచి తీయించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ పోలీసులు తెలిపారు.



బోధన్ పట్టణం రాకాసిపేట్‌లో మాట్లాడుతున్న బోధన్ ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ సతీమణి ఆయేషా ఫాతిమా





బోధన్ పట్టణం ఆజంగంజ్‌లో ప్లకార్డులతో ప్రచారం ..



రాజీవ్‌నగర్ తండాలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

# మరింత అభివృద్ధి కోసం షకీల్‌ను గెలిపించండి

బోధన్, నవంబర్ 19: బోధన్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలన్నా.. సీఎం కేసీఆర్ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందాలన్నా మరోసారి బీఆర్ఎస్ అభ్యర్థి మహ్మద్ షకీల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ సతీమణి ఆయేషా ఫాతిమా ఓటర్లను కోరారు. బోధన్ పట్టణం రాకాసిపేట్, పాండుఫారం ప్రాంతాల్లో ఆదివారం ఆమె రోడ్డు షో నిర్వహించి కార్నర్ మీటింగ్‌ల్లో మాట్లాడారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే రూ.400లకే గ్యాస్ సిలిండర్ అందుతుందని, ప్రతి మహిళకూ సౌభాగ్యలక్ష్మి పథకం కింద రూ.3000 అందజేస్తారని అన్నారు. దురదృష్టవశాత్తు కుటుంబంలో ఎవరైనా మృతి చెందితే బాధిత కుటుంబానికి కేసీఆర్ బీమా పథకం కింద రూ.5 లక్షలు ఆర్థిక సాయం అందుతుందన్నారు. రేషన్ షాప్‌ల్లో సన్నబియ్యం ఇస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారన్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతోపాటు రైతుబంధు, రైతు బీమా, ఆసరా పింఛన్లను బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేసిందన్నారు. ఎమ్మెల్యే షకీల్ కృషితో బోధన్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి సాధించిందని ఆయేషా ఫాతిమా అన్నారు. ప్రచారంలో రాకాసిపేట్‌లో బీఆర్ఎస్ బోధన్ పట్టణ అధ్యక్షుడు రవీందర్ యాదవ్, పట్టణ నాయకులు పి.గంగాధర్‌గౌడ్, తోకల గంగారెడ్డి, పాండుఫారం కార్నర్ మీటింగ్‌లో రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.



నవీపేట మండలం మోకన్‌పల్లిలో ప్రచారం..

**బీఆర్ఎస్ అభ్యర్థి షకీల్‌ను గెలిపించాలి**

శక్కర్‌నగర్, నవంబర్ 19: అన్ని వర్గాల ప్రజలు సంక్షేమ పథకాల్లో లబ్ధిపొందాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ బోధన్ పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని 13వ వార్డు ఆజంగంజ్, చెక్కిక్యాంప్‌లో స్థానిక బీఆర్ఎస్ యువజన పట్టణ అధ్యక్షుడు శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో రూపొందించిన అంశాల ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. 4వ వార్డులో కౌన్సిలర్ డేగావత్ ధూప్‌సింగ్ నాయక్, పార్టీ ఎస్టీ సెల్ పట్టణ కమిటీ అధ్యక్షుడు ప్రవీణ్ జాదవ్ నాయక్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. మహ్మద్ షకీల్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

**కారు గుర్తుకు ఓటు వేయాలి**

బోధన్ రూరల్, నవంబర్ 14: కారు గుర్తుకు ఓటు వేసి బోధన్ ఎమ్మెల్యే అభ్యర్థి షకీల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బోధన్, సాలూరా మండలాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చాలని కోరారు. ఇంటింటికీ తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను వివరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

**నవీపేట మండలంలో..**

నవీపేట, నవంబర్ 19: మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వొక్కెర్ల నర్సింగ్‌రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ అభ్యర్థి షకీల్‌కు మద్దతుగా ప్రచారాన్ని ఉధృతం చేశారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో అంశాలను ప్రజలకు వివరించారు. మోకన్‌పల్లి గ్రామంలో మాజీ ఎంపీటీసీ దూడల శ్రీనివాస్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సాయిలు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. నవీపేట, రాంపూర్, ఎల్‌కేఫారం తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు.